వాది సివిల్ దావా దాఖలు చేసినందున మీకు పై కోర్టువారి ఎదుట 28.1.91తేది ఉదయం 10 గంటలకు హాజరై మీ తగిన ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును

-SLV రమణారెడ్డి, వాది అడ్వొకేటు

శివారెడ్డి పద్యాలు

ముఖ్యమంత్రి ఆగమనము

ఆంధ్ర ముఖ్యమంత్రి
అధికారము టన్నెల్
వచ్చిరిగిరి, ఎన్నో ఆశలారి
ప్రజలు ముమ్మర్లు పైపైకెత్తారు
తీరమనిన్నాళ్ళవరి చిన్నరాజు!

పోలీసోడు వన్ను పోసిన నా తీరు
జనుసు జారి మునరింవము.
ఎన్నో లోపిశోళ్ళ ఎల్ జనార్దనరెడ్డి
కలుసుకున్న చూడ తరవతీర!

వింగిశెగయ్య జాతి నెల్లూరు డిస్ట్రిక్టు
అయ్యు కాంగిరేసుదొ ప్రతిష్ఠ
నీదె ముఖ్యమంత్రి నిజము దారాం దె
జయగుకవికి ఎంత జాడో తెలుసు?

కవిని కౌగిలించి కరదాలనముజేసి
ఆదరించినావు ఆ తకంటె
యింతకంటె భాగ్యమేముంది యేదంది
అంతొయింతొ తమకు అప్పు జాలి!

పరిణయోత్సవాన్ని పైపైనదర్శించి
పరిచయోత్సవాన్ని పొరజారి
విందులారగించి విర్రేళ వేందిన్న
కవికి యెంతదిన్న కడుపునిండు!

ఇరాకు కువైటు

అమెరికా కువైటు అండ్దరొక రైయ్యి
ఆ యిరాకుపైకి అలముకు
ఎగిరి యెందుకింత దిగజారిపోయ్యా!
ఆ విరేశముల్లొ అందరంత!

కకపాలమోర్చి రాజ్యమ్ము కోట్లాది
ప్రజల చిన్న పెద్ద పల్లొగలనీ
పొయ్యారిమొకాయం, పోరపాటులంక డి
అతిజరూప యుద్ధమాపుకోండి!

తప్పులుండివచ్చు తండోపతండాలు
కలతలుండివచ్చు కాదనమ్న
ఎటుకలున్నవండు యుద్ధమగలేస్తార!
పల్లొగలుపులార మానవతను!

అనదాకవస అహ్వానమంపి పద
రమ్మనంటి వచ్చి రాతజేస.
వర్ధనంబె నేను వచ్చేటిలేనేల
తంటబోసుకోండి తన్నుకోండి!

కడుపునింపుకోను పిడికెడన్నంజాలు,
కట్టుకోను యింత బట్టజాలు
ఎందుకీదురాశ, ఏమైయ్య పోతావొ
కట్టకడకు నడదు కటిపాలు!

ఇ. సి. జి. రెడ్డిగారు!

ఎందుకండి యీడి కీకటోచికి రెండు
పుస్తకాలు కవ్వు పౌరలు గమ్మ
అక్షరాలు సరిగ అగుపించడంలేదు,
నాల్కమీదపెట్టి నమిలిచూస్తు!

ఆ దినాలువేరు, అనాటి ప్రజలేరు
మంచి సెడ్డ వారి మదలేరు!
యీ దినాలువేరు, యీనాటి ప్రజలేరు,
మంచి సెడ్డ వీరి పుందలేరు!

నెల్లూరు సంగతులు

(4 వ పేజీ తరువాత)

లానిచ్చే ప్రతి రూపాయిని సక్రమంగా వాడితీరాలని శ్రీ జనార్దనరెడ్డిగారు కొత్త కమీషనర్‌కు కరకుగా చెప్పినట్లున్నారు ఆ ఆదేశాన్ని కమీషనరు స్థానిక పత్రికలకు లొంగకు డాకిరసాహిస్తే- నెల్లూరు పౌరులు తాము నాగరిక ప్రదేశంలోనే నివసిస్తున్నామన్న భావనకు రాగల్గుతారు.

వి. ఆర్. హైస్కూలు మైదానంలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి నెల్లూరు రోడ్లు రాష్ట్రంలోనే అధ్వాన్న

In the Court of the II Addl. District Munsiff Vijayawada
G. P. No 75/90
Between
Rabindra Kumar Roy -Petitioner
Vs.
Nil -Respondent

పై పిటిషను దాఖలుచేసిన పిటిషనరు తన కుమారుడైన రణేన్ కుమార్ రాయ్ 1-11-1985 తేదీన చనిపోయినాడనిన్ని అతనికి చెందిన వివిధ కంపెనీలలో వున్న రు. 2900/-ల షేర్స్ పొందుటకు పైవుదహరించిన రవీంద్రకుమార్ రాయ్ తప్ప అన్యులెవ్వరికీ ఎట్టి హక్కు లేదని సక్సెషన్ సర్టిఫికేట్ ఇవ్వగలందులకు దాఖలు చేసిన పిటిషను 5-2-91వ తేదీన వాయిదా వేయబడి వున్నది.

సదరు సర్టిఫికేట్ గ్రాంటు చేయుటకు ఎవరికైన ఎట్టి అభ్యంతరము వున్న యెడల వారు 5.2.91 తేదీన ఉదయం 10 గంటలకు పై కోర్టుకు హాజరై వారి అభ్యంతరములు తెలుపగలందులకు ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

-S.M. SULTAN MOOSAVI

పరిస్థితిలో వున్నాయని నిష్కర్షగా చెప్పారు. తన నాలుగేళ్ళ పరిపాలనపైన పేదసీకు చల్లినట్లు ఆయన చెప్పిన ఈ వాస్తవాన్ని గ్రహించి, సవాల్‌గా స్వీకరించి, ఇప్పటికైనా మనసుపెట్టి పని చేస్తారా రమేష్‌రెడ్డి?

కళాభారతి
సాంస్కృతిక పోటీలు

నెల్లూరు "కళాభారతి" మార్చి 3 తేది టౌన్‌హాల్‌లో రాష్ట్రస్థాయిలో లలిత సంగీతం, సినిమాపాటలు, బ్రేక్‌డ్యాన్సు, భరతనాట్యం, వగైరా పోటీలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 15 తేది లోగా పది రూపాయల ప్రవేశరుసుంతో శ్రీ ఎం. శంకరప్రసాద్, అధ్యక్షుడు, 8 వ వీధి, 8 వ క్రాసు, శాంతినగర్, నెల్లూరు-524003 అన్న చిరునామాకు దరఖాస్తులు పంపుకోవచ్చు.

వేద సంస్కృత కళాశాల అయ్యవార్ల కృతజ్ఞతలు

ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి రాష్ట్రంలోని 15 ఓరియంటల్ కళాశాలలను పునరుద్ధరించినందుకు, నెల్లూరు వేదసంస్కృత కళాశాల అధ్యాపకవర్గం తమ కృతజ్ఞతలు తెల్పింది.

నెల్లూరులో ఆం. ప్ర. హిస్టరీ కాంగ్రెస్ సదస్సు

ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 15 వ సదస్సు ఫిబ్రవరి 9, 10 తేదుల్లో నెల్లూరులో జరుగుతుంది ఇందుకు సర్వోదయ ప్రిన్సిపల్ శ్రీ వి. మాధవరావు స్థానిక కార్యదర్శిగా, లెక్చరర్లు శ్రీ జి. వెంకటేశ్వరరావు, డాక్టర్ కె పురుషోత్తం సహాయ కార్యదర్శులుగా ఒక కమిటీ ఏర్పాటైంది. న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ ప్రొఫెసర్ రవీంద్రకుమార్ ఈ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహిస్తారు. రాష్ట్రంలోని నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారని అంచనా

చరిత్రపై శ్రద్ధ కలిగినవారంతా ఈ సదస్సులో పాల్గొనాలని శ్రీ వి. మాధవరావు కోరుతున్నారు.

షాదీ మంజిల్
ముస్లింలకే పరిమితమా?

నెల్లూరు మునిసిపాలిటి నిధులతో నిర్మించిన షాదీమంజిల్ కేవలం ముస్లింలకుమాత్రమే పరిమితమా అని ప్రశ్నిస్తున్నారు హిందూ సేవకసంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు. 6 లక్షలఖర్చుతో, అన్ని సౌకర్యాలతో కట్టిన ఈ భవనాన్ని ఇటీవలనే 'విద్యామంత్రి'గా శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ప్రారంభించారు. అయితే మునిసిపల్ అధికారులు ఇందులో ముస్లింల పెళ్ళిళ్ళు తప్ప, మరేవీ అనుమతించమని చెప్తున్నారట. హాలు అడిగిన వారికి నిరాకరిస్తున్నారట

మునిసిపల్ నిధులతో కట్టిన భవనాన్ని కేవలం ఒక మతంవారికిమాత్రమే కేటాయించడం తప్పుకాదా అన్నది అడగదగిన ప్రశ్న. హైదరాబాదులోని షాదీమంజిల్ నుకూడా హిందూవివాహాలకు వాడుగకు ఇస్తుంటారు అందువల్ల ఈ భవనాన్ని ఇతరులకు వాడుగకివ్వినంత మాత్రాన ముస్లింల మత విశ్వాసాలకువచ్చే ఇబ్బంది ఏదీలేదు అందులోనూ ముస్లిం, హిందూ వివాహం ముహూర్తాలు వేర్వేరు సమయాల్లో వుంటాయి కర్తుగనుక అంతా సవ్యంగా ఉంటుంది.

విశ్వహిందూపరిషత్ నేత రమేష్‌రెడ్డి గారు తదితరులు ఈ సమస్యమీద దృష్టిపెట్టి అందరూ అభిలషించినట్లే మునిసిపల్ అధికారులను ఒప్పించగలిగితే, వాడుకలో ఇప్పుడు గలిగితే మరింత ఉపయోగం ★

పంచాంగం

భీష్మ ఏకాదశి

26 తేది శనివారం భీష్మ ఏకాదశి

ముహూర్తములు

30 తేది బుధవారం ఉదయం 9.40 గంటలకు మీనలగ్నమున వివాహ, గృహారంభ, వ్యాపారారంభములు.

1 తేది శుక్రవారం ఉదయం 8 32 గంటలకు కుంభలగ్నమున వివాహ, వ్యాపారారంభములకు శుభముహూర్తములు.

జనవరి తిథులు

మాఘమాసం:

26 శని	ఏకాదశి	రా	9.10 గం	వ
27 ఆది	ద్వాదశి	రా	6.45	..
28 సోమ	త్రయోదశి	సా	4.50	..
29 మంగళ	చతుర్దశి	సా	1.30	..
30 బుధ	పూర్ణిమ	ప	12.10	..
31 గురు	పాడ్యమి	ఉ	10.30	..
1 శుక్ర	విదియ	ఉ	9.00	..

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

ఆత్మకూరు డిస్ట్రిక్టు మునిసిఫ్ కోర్టులో
E. P. No. 50/87 O S. 85/85

ఒంగోలు వెంకట్రామిరెడ్డి డి హో
Vs.
మల్లెల రామస్వామి జె డి ఆర్

పై నెంబరు ఇ పి మొత్తమును రాబట్టుటకు జె డి తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పై కోర్టులో 4.3.91 తేది ఉదయం 10.30 గంటలకు వేలము వేయబడును పాటపాడదలచినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు: నెల్లూరు డిస్ట్రిక్టు రిజిస్ట్రేషను ఉదయగిరి సబ్ డిస్ట్రిక్టు దుత్తలూరు మండలము రెడ్డదిన్నె గ్రామంలో జె డి కి హక్కు అనుభవము గల స్థిరాస్థి వివరము

వ నం.	పట్టా నం.	సర్వే నం.	పూర్తి విస్తీర్ణం	అనుభవం	తరగతి
1)	291	128.3	య 1.17 లు	సమిష్టిన 1/8 భాగము	మాగాణి

డి హో క్రయం రు. 1000/- అమీనా క్రయం రు. 1500/-

2)	291	148.2ఎ	1.50	1/8 భాగం	తోటభూమి

డి హో క్రయం రు. 500/- అమీనా క్రయము రు 1000/-

3)	291	148.2బి	4.53	1/8 భాగం	మెట్ట

డి హో క్రయం రు. 1000/- అమీనా క్రయం రు. 1500/-

4)	101	98	8.49 లు	3.25 లు	తోటభూమి

హద్దులు: తూ) నల్లబల్లి వెంకటస్వామి వగైరాల భూమి ద) ఒడువ ప) తోగోలు చినసర్వయ్య వగైరాల భూమి ఉ) తోగోలు పెదసర్వయ్య భూమి

పై భూమిలో సమిష్టిన 1/8వ భాగమున్నూ మరియు బండల బావిలో నుండి పారుదల హక్కుతోసహా

డి హో క్రయం రు. 4000/- అమీనా క్రయం రు. 6000/-

5)	64	63	6.36 లు	0.71 లు	తోటభూమి

హద్దులు: తూ) మల్లెల లక్ష్మిరెడ్డి వగైరాల భూమి ద) మల్లెల ఓబయ్య వగైరాల భూమి ప) వాగు ఉ) మల్లెల కోటయ్య వగైరాల భూమి.

పై భూమిలో సమిష్టిన 1/8 వ భాగమున్నూ మరియు దొంగబావి అనుబావిలో పారుదల హక్కుతోసహా

డి హెచ్. ఆర్ క్రయము: రూ 2000-00 లు.

అమీనా క్రయము రూ. 3000 లు

ఎస్. మహాదేవరెడ్డి
డి హెచ్ ఆర్ అడ్వొకేటు

స్వామిసేవ మధ్యలో సందు దొరికితే సినిమా నిర్మాణం

"ఏ తైర్థ్య క్షేత్రంతో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్తు ద్వారా ఆ వెంకటేశ్వరుని కోవెలను మరింత అభివృద్ధిపరుస్తూనే భక్తి చిత్రాలు నిర్మిస్తాము" అన్నారు కాలచు సుబ్బరామిరెడ్డి. తిరుమలేశుని తిరుపతి పరిసరాలను కూడా ప్రత్యేకంగా వుండేలా తిరుపతిలోని ఏడు కొండల్లను దేవస్థానం ఆధీనంలో వుంచుతారట. తిరుమలకొండకు వెళ్ళే మార్గంలో పొడుగు పెద్ద పెద్ద సింహద్వారాలను నిర్మిస్తారట. తిరుమల వైభవం ప్రదర్శిస్తూ, దేశంలోని పలు ప్రాంతాలలో విరాళాలను సేకరిస్తారట. ప్రసాదాన్ని ఢిల్లీలోని భక్తులకూ ద్వారా అందేవిధంగా ఏర్పాట్లు చేస్తారట. ఇది స్వామికార్యం.

ఇక స్వకార్యం: ఆయన ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మిస్తున్న 'సూర్య' చిత్రం దాదాపు ముగిసినట్లే. ఇందులో వెంకటేశ్, సత్యనారాయణ, మోహన్‌ప్రసాద్, లింగయ్య, జ్యోతి, సి. ఆర్ సరస్వతి, కోట శ్రీనివాసరావు, బ్రహ్మానందం నటిస్తున్నారు. కథ, మాటలు పరుచూరి సోదరులు, సంగీతం: ఇళయరాజా కెమెరా: పి. ఎస్. ప్రకాశ్

తిక్కవరపు సుబ్బరామిరెడ్డి నిర్ణయం

ఆయన యావత్ ప్రపంచ ... కలిసి నిర్మిస్తున్న హిందీచిత్రం ఏప్రిల్‌లో ప్రారంభం. ఇందులో శ్రీదేవి, అనిల్‌కపూర్ నాయికా నాయకులు.

ఆదిత్య 369

సైన్స్ ఫిక్షన్ ఫాంటసీ అవడంవల్ల పైపైకు పెట్టడం జరిగిందని అంటున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించిన సింగీతం శ్రీనివాసరావు. ఈ చిత్రంలో బాలకృష్ణ, మోహిని, అమ్రేష్ పూరి, చంద్రమోహన్, గొల్లపూడి మారుతీరావు, జె. వి. సోమయాజులు, స్మిత, టిన్నూ, అన్నపూర్ణ మున్నగు వారు నటించారు. సంగీతం: ఇళయరాజా సమర్పణ: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, నిర్మాత: ఎస్. అనితాకృష్ణ. ఇది సినిమా స్కోప్ చిత్రం. ★

కాపీ ప్రియులకు నిరాశ పరచిన చలనచిత్రోత్సవం

పదహారోసారి అంతర్జాతీయ మద్రాసులో జరుగుతున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శింపబడే చిత్రాలను చూడటానికి సినిమా ప్రముఖులు దాదాపు అందరూ మద్రాసులోనే ఉన్నారు. దర్శకులు కాపీ కొట్టడానికి ఏయే సినిమాలున్నాయో అని తిరుగుతున్నారు. కాని, చాలా మందికి నిరాశే ఎదురైనట్టుంది. కాపీ కొట్టడానికి అనువైన సినిమాలు లేవు. అందుకే ఈ చిత్రోత్సవం చప్పగా ఉందని కొందరి వ్యాఖ్య. కథలు దొరకపోయినా, కొన్ని సన్నివేశాలను, టేకింగ్‌లను కాపీ కొట్టవచ్చని మరొకరి అభిప్రాయం. ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి సుబోధ్ కాంత్ సహాయ్ చేసిన ఓ ప్రకటన చాలామందికి సంతోషం కల్గించింది. డబ్బింగ్ సినిమాలను రెండుసార్లు సెన్సార్ చేసే విధానాన్ని వెంటనే తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఒరిజినల్ చిత్రంలో తొలగించిన సన్నివేశాలను డబ్బింగ్ చిత్రంలో చొప్పించవచ్చని కొందరు నిర్మాతలు అప్పుడే సంబరపడిపోతున్నారు కూడా.

శ్యాంప్రసాద్ రెడ్డి కొత్తచిత్రం

1989 జూలైలో "అంకుశం" చిత్రం ద్వారా మల్లెమాల సుందరరామిరెడ్డి సమర్పణలో ఆయన పుత్రుడు ఎం. శ్యాంప్రసాద్ రెడ్డి నిర్మించే చిత్రంలో రాజశేఖర్ హీరో. రచన: పరుచూరి సోదరులు, సంగీతం: రాజ్‌కోటి, ఛాయ: విజయ్. హైదరాబాద్, ఊర్లు ప్రాంతాలలో ఏప్రిల్‌కు షూటింగ్ ముగించుకొనే ఈ చిత్రానికి సహాయకుడు కె.ఎస్. రవి దర్శకత్వబాధ్యతలను అప్పగించారు. ★

వినోదపు పన్ను పెంపుతో టిక్కెట్ల రేట్లు పెరుగుతాయి

వచ్చే ఏప్రిల్ 1వ తేదీనాటి రెడ్డి ప్రభుత్వం రాయితీలు ప్రకటిస్తూ ఆంధ్రేతర రాష్ట్రాలలో తయారయ్యే చిత్రాలపై వినోదపుపన్ను పెరుగుతుందని ప్రకటించినా, ఆర్డినెన్సు వెలువరించడంలో జాప్యం చేస్తూవచ్చింది. ఈ పెంపు విషయమై చలనచిత్ర నిర్మాతలలోని రెండు రకాల భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తూ వచ్చారు. ఎన్. జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వినోదపుపన్ను పెంపుచేస్తున్నట్లు జి. ఓ. వెలువడింది. జనవరి 11 నుంచి ఇది అమలులోకి వచ్చింది. ఇందువల్ల సినిమా టిక్కెట్లరేట్లు పెరగకతప్పదు. ఆంధ్రేతర రాష్ట్రాలలో తయారయ్యే చిత్రాలకు 28 శాతం పన్ను వసూలు చేస్తారు. ఇందువల్ల డబ్బింగ్‌చిత్రాల నిర్మాణసంఖ్య తగ్గవచ్చు.

ఆడియో కేసెట్ల రంగంలో "మార్గదర్శి మార్కెటింగ్"

"ఈనాడు" వంటి సొంత పత్రికలే కాక తెలుగు "ఇండియాటుడే" వగైరా పత్రికలను తమ 75 ఆఫీసుల ద్వారా పంపిణీ చేస్తున్న మార్గదర్శి మార్కెటింగ్

—తరువాయి 11 వ పేజీలో



నెల్లూరు వి ఆర్ హైస్కూలు మైదానంలో జరిగిన కళ్యాణోత్సవాలలో కట్టుమివస్త్రాలు పంపిణీ చేస్తున్న జనార్దనరెడ్డి: వెంకటగిరి బహిరంగసభలో అలవాటుకు భిన్నంగా వేదికపై ఆసీనురాలైన ముఖ్యమంత్రి సతీమణి రాజ్యలక్ష్మి, విద్యుత్ మంత్రి కె ఎల్ రవీంద్రారెడ్డి

సహగుడు

(4 వ పేజీ కొనసాగింపు)

ఆయనవల్లేదీ మత ప్రచారం తన ధర్మంగా స్వీకరించినవ్వడీ, ఆయనలో మతమౌఢ్యం లేకపోవడం. తాను ఆరాధించే మతమే అధికమైనదన్న భావం ప్రస్ఫుటంగా వ్యక్తమౌతున్నప్పటికీ, ఇతరమతాలపట్ల చులకనభావం లేదాయనలో! అటువంటి వికారం మనస్తత్వం లేకుంటే శ్రీరామ మందిర నిర్మాణంలో విశ్వహిందూపరిషత్ వైఖరిని తప్పుపట్టలేదాయన. క్రైస్తవులకు 'బైబిల్', మహమ్మదీయులకు 'ఖురాన్' వలె హిందూమతస్థులకు ప్రామాణిక మతగ్రంథంలేదని, మహమ్మదీయుల [illegible] గౌరవించను తీసుకున్న షాబానో కేసు తీర్పు అర్థయం తప్పుకాదని నిర్మొగమాటంగా చెప్పేరు.

ఆయన తన ఉపన్యాసాలలో ప్రజలను ముక్కు మూసుకొని, కందమూలాలు తింటూ తపస్సు చేయమని చెప్పలేదు. జీవితంలో క్రమశిక్షణ అలవర్చుకొని మనసును అదుపులో పెట్టుకొను ఆధ్యాత్మికరాధనాన్ని, ధ్యానం అలవర్చుకోమని మాత్రమే చెప్పారు. ఆయన తన న్యాసం వి ఉండే వివేకానందుని ప్రవచనాలు చదివినట్లే వుండింది. మతాన్ని సామాజిక [illegible] వాడుకునే [illegible] కట్టుబడే ఆధ్యాత్మిక సంపన్నులు [illegible] అదర్శప్రాయులు.

సాధారణంగా స్వామీజీలకు భక్తుల నుంచి కానుకలు స్వీకరించడం, భక్తులకు ఇచ్చిపోవడం అలవాటుంది. కాని శ్రీ ఈశ్వర్ స్వామి తనకు నెంరోజులపాటు బసకల్పించిన 'ఆంధ్రకేసరి' భవనం అభివృద్ధికి వడిపేసుకుంటాం రూపాయల విరాళం ప్రకటించారు. ఆ నిధుల తో చేపట్టే పనులకు తన పేరు పెట్టాలనిన అవసరం లేదని కూడా ప్రకటించారు. తన ధనుర్మాస వ్రత నిర్వహణకు గుర్తుగా నెల్లూరులోని ఒక ప్రధాన కూడలిలో ఎలక్ట్రానిక్ టవర్ క్లాక్ నిర్మించాలని అభిలషించారాయన. అయితే స్వామీజీ ఆరాధకులైన శ్రీ అనం వివేకానందరెడ్డి శ్రీ వేమారెడ్డి శ్యామసుందరరెడ్డి ఈ టవర్ నిర్మాణానికి స్వామీజీ నుంచి నిధులు తీసుకోవడానికి తిరస్కరించి, భరుల విరాళాలతో ఆపని చేపట్టే బాధ్యత స్వీకరించారు.

• • •

డాక్టర్ ఎం శ్రీధరరావు డాక్టరుగా కంటే స్నేహ ప్రియత్వం కల్గిన యువకుడిగానే పలువురికి పరిచితుడు. నెల్లూరుకు వచ్చిపోయే ఐ ఎ ఎస్, ఐ పి ఎస్ అధికారి శ్రీధరరావుతో స్నేహం చేయకుండా తిరిగిపోలేరు. యువ పోలీసధికార్లతో స్నేహసంపర్కం వల్ల కాబోలు, శ్రీధరరావుకు ఆటల పిచ్చి కూడా పట్టుకుంది.

ఆ అలవాటుతో వచ్చిన అభ్యాస ఫలితమే. మొన్న కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి వెటరన్ క్రీడాపోటీలలో డాక్టర్‌కు రెండు ప్రథమ బహుమతులు లభించడం. రెండు పరుగుపందాలలో అందరికంటే ఫస్ట్ వచ్చారాయన. ఫిన్లాండ్‌లో జరగనున్న ప్రపంచ వెటరన్ క్రీడాపోటీలలో భారత జట్టు తరపున పరుగుల వీరుడుగా పాల్గొనే అవకాశం డాక్టర్‌కు లభించవచ్చునంటున్నారు.

డాక్టర్‌గా క్షణం విడుదలలేని ప్రాక్టీస్ చేస్తూనే, క్రీడలలో నైపుణ్యం సాధించిన శ్రీధరరావుగారికి నా కంగ్రాట్స్ ★

• ఉత్తరక్రియలు •



మా తండ్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు

సోమపరపు వెంకటరెడ్డిగారు

23-1-91 తేది పరమపదించారు

వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము

వారి ఉత్తరక్రియలు

5-2-91 తేది మంగళవారం–నిలువు

6-2-91 తేది బుధవారం–ఎత్తురేవు

పొదలకూరు [illegible] మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

కుమారులు–కోడళ్ళు
రాజారామమోహనరెడ్డి–కామేశ్వరమ్మ
చంద్రబాబురెడ్డి–ప్రసూన
కుమార్తెలు–అల్లుళ్ళు
[illegible] శారదమ్మ–రామిరెడ్డి
[illegible] విజయమ్మ–శంకరరెడ్డి
[illegible] కౌసల్యమ్మ–రామచంద్రారెడ్డి
వెంకటసుబ్బమ్మ–[illegible]
మనుమలు–మనుమరాండ్రు
[illegible]ంద్రనాథ్‌రెడ్డి, నీరజ, అనీల్, శ్రీలత, శ్రీకాంత్
శ్రీలక్ష్మి, స్వాతి, విష్ణు, సందీప్

సి వి శేషారెడ్డి

(మొదటిపేజీ కొనసాగింపు)

[illegible] తెలుగుదేశం ముఖ్యమంత్రి [illegible] వేదికగా [illegible] దాలుస్తున్నారు ★

రాజకుమారి 'పైరసీ'

సాధారణంగా ముఖ్యమంత్రి [illegible] [illegible] ముఖ్యమంత్రి మాట వెలలోజాలురాలేనా [illegible]

జనవాణి

(8 పేజీ కొనసాగింపు)

1983 నుండి 1988 వరకు [illegible] శాఖాలలో [illegible] విద్యాధికారి [illegible] అధ్యాపకునిగా, ఇప్పుడు జరుగుతున్న ఆక్రమాన్ని [illegible] పరిశీలిస్తే, ఇవి జరుగుతున్న పద్ధతులు ఎంత వరకు సవ్యమైనవిగా [illegible] సందేహం కల్గుతున్నది. ప్రచారం ఎక్కువై, దాని వరుసగా అసలు కార్యక్రమం [illegible]



వెన్నెల హోటల్‌లో జర్నలిస్టులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి: పక్కన కె వి ఆర్ చంద్రయ్య, బండి వెంకటరమణ.

పరకు [illegible] రాజీనామాచేసిన పాపాన పోలేదు [illegible] సాగనివ్వాల్సిందిగా శ్రీమతి సన్నపనేని [illegible] ఆశిస్తున్నది

రాపూరు–డాక్టర్ కె. గోపాలకృష్ణారావు



"అగ్రిమెంటు" చిత్రంలో నాగేంద్రబాబు

విలక్షణంగా తీర్చిదిద్దిన సగటు ప్రేమ కథ

ప్రేమ ఖైది

"ప్రేమ ఖైదీ" నిజానికి ఒక మామూలు సినిమా కథ. ఒక శ్రీమంతుల పిల్ల ఒక పేదపిల్లవాడి ప్రేమ కథ ముందుగా శ్రీమంతుల పిల్ల తొందరపడి పేద పిల్లవాడి ప్రేమలో చిక్కుకుంటుంది. ధనవంతుల పిల్ల ప్రేమలో పడ్డ పేదవాడి జీవితం ఎన్ని మలుపులు తిరుగుతుందో, ఎన్ని కష్టనష్టాలు ఎదురవుతుందో సవివరంగా చెప్పిన సగటు సినిమా కథ ఇది. ఈ ప్రేమ కథ మామూలుదే అయినా దీనికి కాలం నేరస్తుల జైలు వాతావరణం జోడించటంతో మంచి ఆసక్తి ఏర్పడుతుంది. ఈ రెండు అంశాలను జోడించి ఈ కథను తెరకెక్కించటం వల్ల ఈ చిత్రం ఒక విలక్షణమైన చిత్రంగా తీర్చిదిద్దింది. పకడ్బందీగా కథనంతో, హాస్యతో కూడిన సన్నివేశాలతో, కె ఇరాపనిరవంతో, ఉతర సాంకేతిక ప్రతిభాంతో ముఖ్యంగా దర్శకుడు ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వంతో ఈ చిత్రం ఆసక్తిదాయకంగా, ఆహ్లాదకరంగా, ఆనందదాయకంగా ప్రజాదరణ పొంది గలిగింది. సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేరు నిలబెట్టగలిగింది.

హీరో, హీరోయిన్ పాత్రలకు మనను పసిడి వయసులో ఉన్న వారిని ఎన్నుకోవటంలోనే దర్శకుని ప్రతిభ వ్యక్తమైంది. బాలానటుల నుంచి యువకులుగా హీరోలు హీరోయిన్లను చూసి చూసి విసుగెత్తిన వారికి అప్పుడే వయసొచ్చిన పిల్లల్లాంటి యువ జంటను హీరో హీరోయిన్లుగా చూడటం ఎంతో బాగా వుంటుంది. హీరో చంద్రంగా ఈ యొక్క చిత్రాల్లో పేరుగాంచిన హరీష్, హీరోయిన్ సీలమగా కన్నడ చిత్రాల్లో పేరుపొందిన మాలాశ్రీ నటించారు. వీరిద్దరి ప్రేమ సన్నివేశాలు జీవనాదాన్ని రస వాదాన్ని సరసంగా పులకరింపజేశాయి. చంద్రం తనను ప్రేమించేట్టు చేసేందుకు సీలమ అరచేతులకు గోరింటాకు పెట్టుకొని చిలిపి పనులతో చంద్రాన్ని ఆట పట్టించిన తీరు మత్తుగా గమ్మత్తుగా వుంది.

తన దగ్గర పనిచేసే పేదవాడైన చంద్రం తన కుమార్తె సీలమను ప్రేమించటం ఇష్టం లేక కాపీనీడు చంద్రాన్ని హత్య కేసులో ఇరికించి కాల

చిత్ర సమీక్ష

గిద్దలూరు గోపాలరావు

నేరస్తులను సన్మానించే జైలుకు పంపుతాడు. చంద్రాన్ని వెతుక్కుంటూ సీలమ జైలుకు వెళ్ళటం చూసి, చంద్రాన్ని చంపించాలని ప్రయత్నిస్తాడు కాపీనీడు అజైల్లో వున్న కాలనేరస్తులచేత దొంగ కనాలు చేయించి డబ్బుగడించే జైలు అధికారులు కాపీనీడుకు అండగా నిలుస్తారు. ఇంతలో నిజాయితీగల ప్రజాపతి ఆ జైలుకు సూపరింటెండెంటుగా వస్తుంది. చంద్రం హత్యా నేరం చేసిన ఖైదీకాదని ఒక యువతి హృదయాన్ని దోచుకున్న ప్రేమఖైదీ అని ఆమె తెలుసుకుంటుంది. చీకటి జీవితంలో వెలుగును ప్రసరింప జేసే మానవ హృదయం అమెది. సీలమ చంద్రం ప్రేమకథ దీపానికి ప్రజాపతి ప్రమిద వత్తిగామారి వ్యతిరేక వ్యక్తులను ఎదిరొడ్డి వారి ప్రేమదీపం కొడిగట్టకుండా దీపింపజేస్తుంది ఈ ప్రేమికుల పెళ్ళి జరిపించటంలో తన జీవితం తాను పదిలంగా వుంటూ కూడా ప్రజాపతి ప్రాణాలు పోగొట్టుకుంటుంది. తానూ పెళ్ళికొడుకులు వేసుకుని పెళ్ళిదుస్తులు ధరించి వెళ్ళారు.

ప్రజాపతి పాత్ర కోసం రాసిన సీలమ, చంద్రం ప్రేమ కథ బాలావిషయమై గాను ఉంది. కాంతం నేను నేను విప్పి చెప్పనా సీల్ జైలు కాంతం బాలా పదమని కాలు గొడచటం మరియు సహాయం చేసిన గొడ్డలి పెట్టులా వుంది ఎన్నో తప్పులు చేసిన కాలనేరస్తులు ప్రేమఖైదీ సీలమ చంద్రంలను కలిపి మంచివారు చేసేందుకు చంద యూ చెయ్యి మీద చెయ్యివేసి చేతులు కలిపిన దృశ్యం గొప్పగా వుంది. ప్రేమికులను కలిపేందుకు ప్రజాపతి తన కొడుకును కాల్చి చంపటం తానూ బలికావటం చిత్రం చివరన మంచి పతాకస్థాయినందుకున్నాయి. ఇందుకు చిత్రం మొత్తంమీద దర్శకుని ముద్ర బలదర్పంగా వుంది. దర్శకత్వానికి సరసమైన వెలగట్టే అరాదైనరూనిక రాత్రి, కొలబద్దలు ఈ దర్శకునివద్ద వున్నట్టు ఈ చిత్రం చాటిచెప్తుంది.

పరచూరి బ్రదర్స్ మాటలు బాగున్నాయి. వేటూరిపాటలు ఈ నోటా అ నోటా వినిపించేదిగాలేవు రాజ్-కోటి సంగీతం నేపథ్యసంగీతం మెచ్చుకోతగింది. రవి ఫోటోగ్రఫీ రమణీయం

తనలో కోరికలున్నా వాటిని కొవసాగించుకొనే శక్తిలేక తనమనసులో ఎండా వాన, చీకటివెలుగులు, భయము ధైర్యాల దాగుడుమూతలాడుతుండే చంద్రపాత్రలో హరీష్ రాణించాడు సీలమ పాత్రలో మాలా శ్రీ చాలా హుషారుగా, చిలిపిగా గిలిగింతలు పెట్టింది. ప్రేమజీవుల కష్టాలన్నీ మూటగట్టి నెత్తిన పెట్టుకొని సమస్యను పరిష్కరించిన బరువైన ప్రజాపతి పాత్రలో ఎందుకల్లో శారద తెలిపోయింది. ఎంతో నేర్పరియైన ఈ పాత్రి తనభర్త్రి లాగుతున్నది న్యాయమా, తనకొడుకు చదువుతున్నాడా రౌడీగా తిరుగుతున్నాడా అని తెలుసుకో లేనంత బలహీనంగా చూపటం కారణమేమో. హీరోయిన్ తండ్రి కాపీనీడుగా గోకిన రామారావు చంగని తన నటనాత్వం బాగా చూపాడు. హీరో తండ్రిగా పి.ఎల్. నారాయణ చాలా స్వాభావికంగా నటించాడు. బ్రహ్మానందం హాస్యం సున్నితంగావుంది.

సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున వెంటవెంటనే మంచిచిత్రాలను అందిస్తున్న నిర్మాత డి. రామానాయుడికి కళాంజలి ఘటించవచ్చు.

★

పినాకినీతీరం

(3 వ పేజీ తరువాయి)

నూతన వారపత్రికను ప్రారంభించబోతున్నాడు. కాసేపు అక్కడకు వెళ్ళి చూసివస్తాము" అన్నాడు. ఇట్లు నేనూ శ్రీ పెనుమార్తినాయుడుగారితో కూడా, మీ పత్రిక ప్రారంభోత్సవమునకు వెళ్ళుట ప్రాప్తించింది మేము వెళ్ళి చరరాపం మీద కూర్చున్నాము. చాలా చిన్న సభ అంతా లెక్క వేస్తే పదిహేనుదాకా వుండవచ్చు. తు కూడా వెళ్ళలేకపోయాము. మన్నెపల్లి వారు పత్రికయందింకెట్లు జ్ఞప్తి ఒక్క రావుతీరోజు అటువంటిది. 'పేటరు'ను బిగించిపై పత్రికమీద మేలుకొని, వలిచిన వారికి చెప్పారు పనివారికి దరిము, ఈ జిల్లాను ఇరదిపేను అభిమానం యున్నట్లు జ్ఞప్తి".

పత్రిక అన్నిసమయములకు చెప్పు కవిసార్లలో ప్రతివున్నది ఆనౌక్కడినే

వని శ్రీరామనాథం చివరన్న [illegible] విలువైన ఈ సంగీతాన్ని ప్రసారించుకు రామనాథంగారికి మా కృతజ్ఞత తెలియ జేస్తున్నాము

సినిమా

(9 వ పేజీ తరువాయి)

వారికి 2, 500 మందికి పైగా సూక్స్ ఏజెంట్స్ వున్నారు పత్రికంతో పాటు ఆడియో కేసెట్స్‌ను కూడా పంపిణీ చేయడానికి ఒకేసం ఈ సంస్థ నిశ్చయించింది. ఉషాకిరణ్ మూవీస్‌వారి "అమ్మ, అత్త" చిత్ర పాటలను ఒకే కేసెట్‌గా 25 రూపాయల వెలకు ఇటీవల విడుదల చేశారు. ఇతరచిత్రాల కేసెట్లనుకూడా మార్కెటింగ్ చేయడానికి ఈ సంస్థ నిశ్చయించింది.

సంగీత దర్శకులు రాజ్-కోటి ఏజెంట్ వారితో స్వంతంగా 'ఆర్ కె రికార్డింగ్' కంపెనీ నెలకొల్పారు. వీరు సంగీతమిచ్చే చిత్రాల పాటలేకాక ఇతర చిత్రాల పాటల కేసెట్లను కూడా తయారు చేస్తారట కేసెట్ 20 రూపాయలకి అన్ని చిక్కుడా కరీసు ఉండబోదని వీరి ఒక ప్రాయం మొత్తంమీద ఆడియో కేసెట్స్ రంగంలో కూడా పోటీ ఏర్పడింది.

గూడూరు సబార్డినేట్ జడ్జి కోర్టులో

E. P. No. 6/89 O S No. 20/83

రావపూడి వెంకటసుబ్బయ్య -వాది (డి హో)

Vs

1) బొర్రా వీరరాగవరెడ్డి (Died)

L R 3) బొర్రా నరసమ్మ W/o. వీరరాగవరెడ్డి వగయిరాలు -రెస్పాండెంట్లు (జె డి)

-యాలం ప్రకటన -

ఈ నెంబరున వాది (డి హో) డిక్రీ కాని మొత్తము వగయిరాలు రాబట్టుకొనుటకుగాను ఈ దిగువ వివరింపబడ్డ రెస్పాండెంటు (జె డి) గారాకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తేది 28-1-1991 పగలు 10 గంటలు మొదలు సాయంత్రం 5 గం॥ లోగా పై కోర్టువారి ఎదుట బహిరంగముగా యాలం జరుపబడునని యిందుమూలముగా తెలియ. రవకమైనది యాలం పాటను పాడుటకు పాటదార్లు హాజరు కావలెనని యిందుమూలముగా తెలుపడమైనది

- షెడ్యూలు -

నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా రాపూరు సబ్ రిజిస్ట్రారు యిలాకాకో చేరివ చినగోపవరం గ్రామములో రెస్పాండెంటు (జె డి) స్వార్జిత నామధేయములో వుండు భూముల యొక్క వివరము.

వ. నం.	పట్టా నం	సర్వే నం	విస్తీర్ణం యట్లు	కాపతు	హెక్టార్సు	డి హో విలువ	ఆమీనా విలువ
1)	272	896.20	1.64	మెట్ట	0.66	1640/-	6560/-
2)	272	896.2A	0.33	మెట్ట	0.13	330/-	1320/-
3)	272	896.2B	0.34	మెట్ట	0.13	340/-	1360/-
4)	164	896.2	0.33	మెట్ట	0.33	680/-	

"GIVEN UP"

ఇందులోని నానా జాతి ఫలవృక్షములతో సహా 70 చీని చెట్లున్నూ 190 నిమ్మ చెట్లున్నూ, 12 మామిడి చెట్లున్నూ టెంకాయచెట్లు, 2 జామ చెట్లున్నూ కపిలబావి ఆయిల్ ఇంజను పంపుసెట్టుతోన్నూ షెడ్డు బావి మరియు వుద్దికాల్వయున్నూ; (Trees namely including all kinds of fruits being 70 Chinee Trees, 190 Lime Trees 12 Mango Trees Coconut Trees and 2 Jama Trees Kapila well Oil engine Pump set with Shed Bavi and Uddi Kalava

6)	272	151.3	1.25	మెట్ట	0 60	1025/-	10,000/-
7)	272	804.1B	3.68	,,	1.46	3680/-	3880/-
8)	272	405.3B	0.36	మాగాణి	0.14	720/-	3340/-
11)	150	404.3A	0.25	,,	0 10	450/-	2250/-
14)	4	406	1.15	,,	0.46	200/-	2810/-
		(సమిష్టిన 0.29 ట్లు) మాగాణి					
15)	4	405	0.25	మాగాణి	0 10	430/-	=
		Given up యిందుకు పారుదలం అయ్యే సీక హక్కులతోన్నూ					
16)	279	398	1.00	మెట్ట	0 40	1000/-	1000/-

యినాం

షరా ఎ) ఈ నెంబరున 4 మరియు 15 ఐటంసులను వాది వదలుకోవడమైనది

బి) ఈ నెంబరున 5, 9, 10, 12, 13 ఐటంసులు యాలం జరుపబడినది

సి) ఈ నెంబరున వాది (డి హో) యాలంపాటను స్వయముగా పాడుటకు ఉత్తర్వు పొందినారు

తేది వాయిదా 28 1.1991

వై. రామారావు
వాది తరఫు అడ్వొకేటు

ZAMIN RYOT (Telugu Weekly) NELLORE 25-1-1991

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా జిల్లాస్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వెలసిన హాస్పిటల్

అపోలో హాస్పిటల్-నెల్లూరు

నెల్లూరులోని అత్యాధునిక అపోలో హాస్పిటల్ అన్ని వర్గాల ప్రజానీకానికి అందుబాటులో ఉండి వైద్య సదుపాయాలు అందించడానికి ఈ నెల **27**వ తేదీన నెల్లూరు పట్టణానికి అంకితం చేయబడుతుంది.

అపోలో హాస్పిటల్ - మద్రాసు నుండి మరియు అపోలో హాస్పిటల్-హైదరాబాదు నుండి ప్రఖ్యాత సూపర్ స్పెషలిస్టులు ప్రతివారం క్రమంగా అపోలో హాస్పిటల్ - నెల్లూరుకు విచ్చేస్తూ, అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో అన్ని రకముల ప్రత్యేక చికిత్స ప్రక్రియలకు తోడ్పడెదరు. లేబొరేటరీ పరీక్షలు మొదలగునవి విదేశాల నుండి దిగుమతి చేసుకొనబడిన పరికరముల సహాయముతో త్వరితగతిన విశదీకరించి తగు వైద్యసదుపాయములు వెనువెంటనే కల్పించెదరు.

- అంతర్జాతీయ ప్రమాణాలకు లోబడి ఆధునిక ఆపరేషన్ థియేటర్లు
- గుండె జబ్బులకు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మరియు కంప్యూటర్ సహాయముతో గుండె జబ్బుల నిర్ధారణ పరికరములు
- అల్ట్రా సౌండ్ స్కానింగ్ మరియు ఎకో గుండె పరీక్షలు
- 24 గంటలూ పని చేసే అత్యవసర చికిత్సా విభాగము, లేబొరేటరీలు, బ్లడ్ బ్యాంక్, అంబులెన్స్ సదుపాయములు.
- అధునాతన నేత్ర పరీక్ష వైద్య సదుపాయములు
- ప్రత్యేక నైపుణ్యము కలిగి, శిక్షణ పొందిన నర్సులు మరియు ఇతర ఆస్పత్రి సిబ్బంది అందించే సేవలు.

★ మరెన్నో ఇతర అధునాతన సదుపాయములు.

పూజ :
27-1-1991
ఉ॥ గం॥ **10-30** - మ॥ గం॥ **1-00**

తదుపరి
డా॥ ప్రతాప్. సి. రెడ్డి
ఛైర్మన్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్
ఉపన్యసించెదరు.



బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్

శ్రీ పి.ఓబుల్ రెడ్డి
ఛైర్మన్, అపోలో హాస్పిటల్స్, నెల్లూరు

డా॥ ప్రతాప్.సి.రెడ్డి
ఛైర్మన్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్

డా॥ వి.గోపాల్‌రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్

శ్రీ పి.కృష్ణారెడ్డి
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

శ్రీ ఎస్. కృష్ణమూర్తి

డా॥ పి.కవిత రెడీన
డైరెక్టర్

డా॥ సి.సుధాకర్
డైరెక్టర్

శ్రీ ఎ.రంగరాజు
డైరెక్టర్

డా॥ ఎ.జయచంద్రారెడ్డి
డైరెక్టర్

శ్రీ జి.కుమారస్వామిరెడ్డి I.A.S.
నామినీ డైరెక్టర్, APIDC

శ్రీ పరమశివన్‌రావు I.A.S.
నామినీ డైరెక్టర్, APIDC

శ్రీ ఎస్.నాగేశ్వరరావు I.A.S.
నామినీ డైరెక్టర్, A.G.M. APSFC

Edited, Printed & Published by ... at the Zamin Ryot Press, Nellore